# శ్రీసూక్తము

**ఓం హిరణ్యావర్ణాంహరిణీం సువర్ణ రజ తస్రజామ్ ।**

**చన్ద్రాంహిరణ్మయీంలక్ష్మీ జాతవేదోమమావహ ॥ 1**

**తాత్పర్యము** :- ఓ అగ్నిదేవా! ఓజాతవేదా! బంగారముయొక్క కాంతివంటి కాంతి, పచ్చని వర్ణమును కలిగి బంగారు, వెండి పూలదండలచే అలంకరింపబడి చంద్రునివలె మనోరంజకయు, సువర్ణరూపయు అగు శ్రీదేవిని నీవు నాకొఱకు ఆహ్వానింపుము.

**ఓం తామ్మ ఆవహజాతవేదో లక్ష్మీ మనపగామినీమ్ ।**

**యస్యాం హిరణ్యం విన్దేయం గామశ్వమ్పురు షానహమ్ ॥ 2**

**తాత్పర్యము** :- ఓ జాతవేదా! ఆ లక్ష్మీదేవివలన వెంటనేనాకు బంగారమును, ఆవులును, గుఱ్ఱములను, పురుషులును (పుత్రులును) నాకు ప్రాప్తించును; కాన దయతో నాకొఱకు పిలువుడు(నీవు పిలిచినచో, ఆదేవి త్వరగ సాక్షాత్కరించును).

**ఓం అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాదప్రబోధినీమ్ ।**

**శ్రియన్దేవీముపహ్వయే శ్రీర్మా దేవీజుషతామ్ ॥ 3**

**తాత్పర్యము** :- శ్రీదేవి గుఱ్ఱములు పూన్చబడిన రథమధ్యముననుండును. ఆ దేవి తన సన్నిధినుండి ఏనుగుల (ఘీంకారధ్వనుల)చే మేలుకొలుపబడును. అట్టి ప్రకాశ మానయగు శ్రీమహలక్ష్మీదేవిని నేను ప్రార్థనాపూర్వకముగ ఆహ్వానించుచున్నాను. ఆ మహాలక్ష్మి నాపైని అనుగ్రహముచే నాకు సాక్షాత్కరించి నాకు లభించుగాక!

**ఓం కాంసోఽస్మి తాం హిరణ్యప్రాకారా మార్ద్రాజ్వలన్తీన్తృప్తాన్తర్పయన్తీమ్ ।**

**పద్మేస్థితా మ్పద్మవర్ణాన్తామి హోపహ్వయె శ్రియమ్ ॥ 4**

**తాత్పర్యము** :- శ్రీదేవి అవాఙ్మానసగోచరమగు బ్రహ్మస్వరూపురాలు. చిఱునవ్వుతో గూడియుండును. బంగారు ఆవరణము కలది. క్షీరసాగరమునుండి జనించినది కాన తడిసియుండును. దేదీప్యమానముగ ప్రకాశించు చుండును. తృప్తిగలది. భక్తులకు తృప్తికల్గించును. తామరపువ్వున నివసించునది. కమలవర్ణమువంటి వర్ణముగనుండును. అట్టి శ్రీలక్ష్మీదేవిని నాకు సాక్షాత్కరించుటకై ప్రార్థనాపూర్వకముగా ఆహ్వానించుచున్నాను.

**ఓం చన్ద్రా మ్ప్రభాసాం యశసాజ్వలన్తీంశ్రియం లోకేదేవజుష్టా ముదారామ్ ।**

**తామ్పద్మి నీమీంశరణ మహమ్ప్రపద్యేఽ లక్ష్మీ ర్మేనశ్యతాన్త్వాం వృణే ॥ 5**

**తాత్పర్యము** :- శ్రీలక్ష్మీదేవి చంద్రునివలె రమణీయమైనది. మిగుల ప్రకాశించును. ఆమె కీర్తి భువనములందు ప్రకాశించును. స్వర్గమున దేవత లామెను సేవింతురు. ఆ దేవి ఉదారగుణము కలది. తామరతీగవలె నుండును. అట్టి శ్రీలక్ష్మీదేవిని నన్ను రక్షించు దేవతగ ఉపాసింతును. అందువలన ఓ లక్ష్మీదేవీ! నా దారిద్ర్యము నశించునుగాక. పై లక్షణములుగల నిన్ను నేను రక్షకురాలుగ గ్రహింతును.

**ఓం ఆదిత్యవర్ణే తపసోఽధిజాతో వనస్పతి స్తవవృక్షోఽథబిల్వః ।**

**తస్య ఫలాని తపసానుద న్తుమాయా న్త రాయాశ్చ బాహ్యాఅలక్ష్మీః ॥** 6

**తాత్పర్యము** :- సూర్యతేజముగల ఓ లక్ష్మీదేవి! నీ తపముచే పుష్పింపకయే ఫలించు మారేడుచెట్టు పుట్టినది. తఱువాత నీ తపమువలన ఆ బిల్వవృక్ష ఫలములు నా అంతరింద్రియ బాహ్యేంద్రియముల అభాగ్యమును నశింపజేయును గాక!

**ఓం ఉపైతు మాన్దేవసఖః కీర్తిశ్చమణినాసహ ।**

**ప్రాదుర్భూతోఽస్మి రాష్ట్రేఽస్మిన్కీర్తి మృద్ధిన్దదాతు మే ॥** 7

**తాత్పర్యము** :- ఓ లక్ష్మీదేవి! ధనపతియగు కుబేరుడును, చింతామణితోడి కీర్తి(దక్షకన్య)యు, నాకు లభింతురుగాక! నేను యీ దేశమున జన్మించితిని నాకు కీర్తియు, సమృద్ధియు కల్గుగాక!

**ఓం క్షుత్పిపాసామలా జ్యేష్ఠామలక్ష్మీ ర్నాశయామ్యహమ్ ।**

**అభూతిమసమృద్ధిఞ్చ సర్వాన్నిర్ణుదమేగృహాత్ ॥** 8

**తాత్పర్యము** :- శ్రీదేవి! ఆకలి దప్పులచే మలినరూపురాలగు జ్యేష్ఠాదేవి యనెడు అలక్ష్మీదేవతను నేను నశింపజేయుచున్నాను. అభాగ్యమును, అసమృద్ధిని అంతను నేను నా యింటినుండి వెడల నడుపుము.

**ఓం గన్ధద్వారా న్దురాధర్షా న్నిత్యపుష్టాఙ్కరీషిణీమ్ ।**

**ఈశ్వరీగ్ం సర్వభూతానాంతా మిహోపహ్వయేశ్రియమ్ ॥** 9

**తాత్పర్యము** :- లక్ష్మీదేవి! పరిమళ స్వరూప. ఎవనికి పొందశక్యముకానిది. ఎల్లప్పుడు పుష్ట అయినది. ఆమెకు ఆవులు, గుఱ్ఱములు అధికము. ఆమె సర్వప్రాణులకు ఈశ్వరి. అట్టి ఆ లక్ష్మీదేవిని నేను ఈ లోకమున సేవింప, అనుగ్రహింపుమని ప్రార్థింతును.

**ఓం మనసః కామ మాకూతిం వాచస్సత్యమశీమహి ।**

**పశూ నాగ్ం రూప మన్నస్యమయి శ్రీశ్శ్రయతాం యశః ॥** 10

**తాత్పర్యము** :- మనోరథమును సంకల్పమును సత్యవాక్యమును పాడిపంటలును మాకు సమృద్ధిగ లభించుగాక! శ్రీకీర్తులు

నాకు ప్రాప్తించుగాక.

ఓం కర్దమేన ప్రజాభూతా మయిసమ్భవ కర్దమ ।

శ్రియం వాసయమేకులేమాతరమ్పద్మ మాలినీమ్ ॥ 11

**తాత్పర్యము** ః- ఓ కర్దమా! నీవలన శ్రీదేవి పుత్రవతి అయినది. పుత్రుడ వైన నీవు నా గృహముననుండుము. కమలహారయగు నీ జనని శ్రీదేవి నా వంశమున నిరంతరము నివసించునట్లు చేయుము.

ఓం ఆపస్రజన్తుస్నిగ్ధాని చిక్లీత వసమే గృహే ।

నిచదేవీమ్మాతరంశ్రియం వాసయ మేకులే ॥ 12

**తాత్పర్యము** ః- దేవతలు స్నేహయుక్త కార్యములను కల్గింతురుగాక. ఓ చిక్లీతుడా! లక్ష్మీపుత్రా! నీవు నా వంశముననుండి, నీ తల్లియగు శ్రీదేవిని నా వంశమున నివసింపజేయుము.

ఓం ఆర్ద్రామ్పుష్కరిణీ మ్పుష్టిమ్పిఙ్గళా మ్పద్మమాలినీమ్ ।

చన్ద్రాంహిరణ్మయీాంలక్ష్మీ ఙ్జాతవేదోమ మావహ ॥ 13

**తాత్పర్యము** ః- ఓ జాతవేదా! (అగ్నిదేవా!) తడసియుండు దేహము కలదియు, పుష్కరిణియు, పుష్టికలదియు, పసుపువన్నెకలదియు, కమలముల దండలు(కంఠమున) గలదియు, చంద్రునివలెరమణీయమైనదియు, బంగారురూపము కలదియు అయిన శ్రీలక్ష్మీదేవిని నాకొఱకు ఆహ్వానము చేయుము.

ఓం ఆర్ద్రాం యఃకరిణీం యష్టిం సువర్ణాం హేమమాలినీమ్ ।

సూర్యాంహిరణ్మయీాం లక్ష్మీఙ్జాతవేదో మమావహ ॥ 14

**తాత్పర్యము** ః- ఓ జాతవేదా! తడుపబడిన దేహము గలదియు, చేత దండము కలదియు, శ్రేష్ఠమగు దేహచ్ఛాయకలదియు, కనకమాలికలు కలదియు, సూర్యప్రవేశముకలదియు, సువర్ణరూపముకలదియు అగు శ్రీలక్ష్మీదేవిని నాకొఱకు నీవు పిలువుము.

ఓం తామ్మ ఆవహజాతవేదో లక్ష్మీమనపగామినీమ్ ।

యస్యాంహిరణ్యం ప్రభూతఙ్గా వోదాస్యోశ్వాన్ విన్దేయమ్పురుషానహమ్ ॥ 15

**తాత్పర్యము** ః- ఓ అగ్నిదేవా! శ్రీలక్ష్మీ నన్ను అనుగ్రహించినచో నాకు అధికమగు బంగారమును, గోవులును, సేవకురాండ్రును, గుఱ్ఱములును, పుత్రులున్ను నాకు ప్రాప్తించు. కావున శ్రీలక్ష్మీదేవిని నాకొఱకు నీవు ఆవాహనము చేయుము.

ఓం యశ్శుచిః ప్రయతో భూత్వాజుహుయా దాద్య మన్వహమ్ ।

శ్రియః పఞ్చదశర్చఞ్చ శ్రీకామస్సత తం జపేత్ ॥ 16

**తాత్పర్యము** :- శ్రీకాముడు(ధనమును కోరువాడు) శుచియై ప్రయత్నముతో శ్రద్ధతో ప్రతిదినమును శ్రీసూక్తమునందలి పై పదునైదు ఋక్కులను జపించవలె. ఆ మంత్రములతో హోమము చేయవలయును.

ఓం ఆనన్దః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః ।

ఋషయస్తేత్రయః పుత్రా స్వయం శ్రీదేవి దేవతా ॥ 17

**తాత్పర్యము** :- ఆనందుడు, కర్దముడు, చిక్లీతుడు అను ప్రసిద్ధులగు ముప్వురును శ్రీదేవియొక్క పుత్రులు. వీరు శ్రీసూక్తమునకు ఋషులు, శ్రీదేవియే దేవత.

ఓం పద్మాసనేపద్మ ఊరుపద్మాక్షి పద్మ సంభవే ।

త్వమ్మాంభజస్వ పద్మాక్షియేన సౌఖ్యంల భామ్యహమ్ ॥ 18

**తాత్పర్యము** :- పద్మాసనము కల్గినదేవీ! పద్మములవంటి తొడలు గల్గినదేవీ! పద్మములవంటి నేత్రములు గల్గినమాతా! పద్మమునందు జన్మించిన అంబా! నీవు నాయందు అనుగ్రహము తోనుండుము. ఓ పద్మాక్షీ! అందువలన నాకు సర్వవిధములగు సౌఖ్యము లభించును.

ఓం అశ్వదాయిచగోదా యిధనదాయి మహాధనే ।

ధనం మేజుషతాం దేవీం సర్వకామార్థసిద్ధయే ॥ 19

**తాత్పర్యము** :- శ్రీదేవీ! అశ్వములను అనుగ్రహింతువు. గోవులను ప్రసాదింతువు. మహాధనమును ఇత్తువు. సర్వకామములయు, ప్రయోజనములయు సిద్ధికొఱకు నన్ను ధనమును అనుభవింపజేయుము.

ఓం పుత్రపౌత్రధనం ధాన్యంహస్త్యశ్వాజానిగోరథమ్ ।

ప్రజానాం భవసి మాతాఆయుష్మంతంకరోతుమామ్ ॥ 20

చన్ద్రాభాంలక్ష్మీమీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీమ్ ।

చన్ద్రసూర్యాగ్ని సర్వాభాం శ్రీమహాలక్ష్మిము పాస్మహే ॥ 21

**తాత్పర్యము** :- శ్రీమాతా! నీవు ప్రజలకు పుత్రులను, పౌత్రులను, కుమారులను, ధనమును, ధాన్యమును, ఏనుగులను, గుఱ్ఱములను, మేకలను, గొఱ్ఱెలను, రథమును అనుగ్రహింతువు. నన్ను దీర్ఘాయుష్మంతునిగ చేయుము. చంద్రుని వలె ప్రకాశముగలదియు, సర్వేశ్వరియు, సూర్యునివలె ప్రకాశముగలదియు, శ్రీదేవియు, ఈశ్వరియు, చంద్ర, సూర్య, అగ్నులవలె ప్రకాశముగలదియు అయిన శ్రీమహాలక్ష్మీదేవిని నేను ఉపాసింతును.

ఓం ధనమగ్నిర్ధనంవాయుర్ధనంసూర్యోధనంవసుః ।

ధన మిన్ద్రోబృహస్పతి ర్వరుణం ధనమశ్నుతే ॥ 22

**తాత్పర్యము** ః- శ్రీదేవి! నీ యనుగ్రహమున, అగ్నిదేవుడును, వాయుదేవుడును, సూర్యుడును, వసువులును, దేవాధిపతిఇంద్రుడును, దేవగురుడగు బృహస్పతియు, వరుణుడును ధనమును పొందుచున్నారు.

ఓం వైనతేయసోమం పిబసోమం పిబతు వృత్రహా ।

సోమంధనస్య సోమినోమహ్యం దదాతు సోమిని ॥ 23

**తాత్పర్యము** ః- శ్రీలక్ష్మీదేవీ! నీ యనుగ్రహమున వైనతేయా! సోమమును త్రాగుము. వృత్రారియగు దేవేంద్రుడు సోమమును త్రాగెను. దయతో నాకు సోమినుల ధనమగు సోమమును అనుగ్రహింపుము.

ఓం నక్రోధోనచ మాత్సర్యం నలోభో నాశుభామతిః ।

భవన్తి కృతపుణ్యానాం భక్తానాం శ్రీసూక్తం జపే త్సదా ॥ 24

**తాత్పర్యము** ః- సదా ఈ శ్రీసూక్త జపమును చేయు పుణ్యాత్ములగు భక్తులకు కోపము నశించును. లోభము వుండదు. మతియందు అశుభాలోచనలు వుండవు.

ఓం వర్షన్తు తేవిబావరిదివో అభ్రస్య విద్యుతః ।

రోహన్తు సర్వబీజా న్యవబ్రహ్మదిషోజహి ॥ 25

**తాత్పర్యము** ః- శ్రీదేవీ! నీ ఆకాశసంబంధమైన మేఘముల విద్యుత్తులు చక్కగ వర్షించుగాక! అందువలన సర్వ ఓషధుల బీజములు మొలకెత్తును, మాతా! నా జ్ఞానమును రక్షించుము. నా శత్రువులను నాశనము చేయుము.

ఓం పద్మప్రియేపద్మినిపద్మహస్తేపద్మాలయేపద్మ దళాయతాక్షి ।

విశ్వప్రియే విష్ణుమనోనుకూలెత్వత్పాదపద్మంమయి సన్నిధత్స్వ ॥ 26

**తాత్పర్యము** ః- ఓ పద్మప్రియా! పద్మినీ! పద్మహస్తా! ఓ పద్మాలయా! పద్మదళాయతాక్షి! విశ్వప్రియా! ఓ విష్ణుమనోనుకూలా! అనుగ్రహించి, నీయొక్క పాదపద్మముల సన్నిధిలో సదా నా హృదయము నుండనిమ్ము.

ఓం యాసాపద్మాసనస్థా విపులకటితటీపద్మ పత్రాయతాక్షీ ।

గంభీరావర్తనాభి స్తనభరణమితాశుభ్రవస్త్రోత్తరీయా ॥ 27

లక్ష్మీర్దివ్యైర్గజేంద్రైర్మణిగణఖచితై స్స్నాపితా హేమకుంభై ।

నిత్యంసా పద్మహస్తా మమవసతు గృహేసర్వమాఙ్గళ్యయుక్తా ॥ 28

**తాత్పర్యము** :- శ్రీదేవి పద్మమున కూర్చుండియుండును, ఆ దేవి విస్తరించిన కటి(నడుము) ప్రదేశము కలది. పద్మపత్రములవలె విశాలమగు నేత్రములు కలది. నీటి సుడిగుండమువలె లోతగు నాభి కలది. ఆమె తన స్తనభారమున వంగి యుండును. ఆమె స్వచ్ఛమగు వస్త్రోత్తరీయసంయుక్త. దివ్యగజరాజములతోడి వివిధ మణిగణఖచితములగు కనకకుంభములచే అభిషేకింపబడుచుండును. ఆమెకు హస్తము లందు తామరపూలుండును. ఆమె సమస్త శుభములతో కూడియుండును. అట్టి శ్రీలక్ష్మీదేవి సదా నా గృహమునందు స్థిరముగనుండుటకు, అనుగ్రహించుటకు ప్రార్థించుదును.

ఓం లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరఙ్గధామేశ్వరీమ్ ।

దాసీభూతసమస్త దేవవనితాం లోకైకదీపాఙ్కురాం ।

శ్రీమన్మన్దకటాక్షలబ్ధవిభవబ్రహ్మేన్ద్రగఙ్గాధరామ్ ।

త్వాంత్రైలోక్యకుటుంబినీంసరసిజాంవన్దేముకున్దప్రియామ్ ॥ 29

**తాత్పర్యము** :- శ్రీలక్ష్మీదేవి క్షీరసముద్రరాజుయొక్క పుత్రిక. ఆమె వైకుంఠమునకు ఈశ్వరి. సమస్త దేవకాంతలు ఆమెకు సమస్తోపచారములు చేయు దాసీజనులు. ఆమె సమస్తలోకములను ప్రకాశింపజేయగల దీపకళవంటిది. ఆమెయొక్క చల్లని కడగంటిచూపులచే బ్రహ్మ, ఇంద్రుడు, శివుడు సమస్త వైభవములను పొందిరి. ఆమెకు త్రిలోకములే కుటుంబము. విష్ణుమూర్తియొక్క ప్రియురాలు, పద్మమునుండి వుద్భవించినది. అట్టి శ్రీలక్ష్మీదేవికి నమస్కరింతును.

ఓం శుద్ధలక్ష్మీర్మోక్షలక్ష్మీర్జయలక్ష్మీ స్సరస్వతీ ।

శ్రీర్లక్ష్మీర్వరలక్ష్మీశ్చప్రసన్నామమసర్వదా ॥ 30

**తాత్పర్యము** :- శ్రీలక్ష్మీదేవియే శుద్ధలక్ష్మి. ఆమెయే మోక్షలక్ష్మి, జయలక్ష్మి, సరస్వతీదేవి, వరలక్ష్మియు ఆమెయే. అట్టి శ్రీలక్ష్మిదేవి ఎల్లప్పుడు నాకు ప్రసన్నురాలగుగాక!

ఓం వరాఙ్కుశౌ పాశమభీతిముద్రాంకరైర్వహన్తీం కమలాసనస్థామ్ ।

బాలార్కకోటి ప్రతిభాం త్రినేత్రాంభజేహమమ్బాం జగదీశ్వరీంతామ్ ॥ 31

**తాత్పర్యము** :- జగదీశ్వరియగు శ్రీలక్ష్మీదేవి తన రెండు చేతులయందు పాశమును, అంకుశమును ధరించి యుండును. తక్కిన రెండు చేతులలో ఒకటి వరముద్రముతోను, రెండవది అభయముద్రతోను ఒప్పుచుండును. ఆమె కమలము నందు కూర్చుండును. కోటిబాలసూర్యుల కాంతివంటి అనంతకాంతిగలది. ఆమెకు మూడు నేత్రములు. అట్టి అంబను నేను భజింతును.

ఓం సర్వమఙ్గళమాఙ్గల్యే శివేసర్వార్థసాధకే ।

శరణ్యేత్ర్యంబికే దేవి నారాయణి నమోస్తుతే ॥ 32

**తాత్పర్యము** :- శ్రీదేవి సర్వమంగళ స్వరూపము. అమె శివా(త్రిదేవీలరూపము) కాన ఇట శివా యనబడెను. ఆమె సర్వప్రయోజనములను సాధించగలది. ఆమె త్రినేత్రములుకలది. అట్టి జగదీశ్వరిని శరణు పొందుదును.

హరిః ఓమ్ తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

...............ఇతి శ్రీసూక్తం సమాప్తమ్............................